క్లుప్తంగా

పాఠశాలకు దాతల చేయూత

మరిపెడ రూరల్: మండలంలోని వెంకంపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మంగళవారం దాతలు చేయూతనందించారు. ఇదే గ్రామానికి చెందిన విశ్రాంత ఎంఈఓ దుర్గా రాజు వెంకటరామారావు, ప్రభాకర్‌రావు, ఉదయ్‌కుమార్ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులతో పాటు స్పోర్ట్స్ మెటీరియల్, అంగన్‌వాడీ విద్యార్థులకు వెయింగ్ మిషన్, ప్లేట్స్, గ్లాసులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవీందర్, గౌతమి, సర్పంచ్ ఉప్పలమ్మ, అంగన్‌వాడీ టీచర్, పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి కృషి చేయాలి

మరిపెడ రూరల్: కల్లుగీత కార్మిక సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు యామగాని వెంకన్న, సర్పంచ్ చిత్తనూరి అనూష వెంకన్న అన్నారు. మండలంలోని ఎడ్జెర్లలో 2023 సంవత్సర క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మొగుళ్ల యాకన్న, కొయ్యాల వెంకన్న, లక్ష్మయ్య, ఐలయ్య, లింగన్న, వెంకన్న, యాక య్య, పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కురవి : స్థానిక మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, 6, 7, 8వ తరగతుల్లో మిగిలిన సీట్ల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పుష్పజారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో ముస్లింలకు 51, క్రిస్టియన్‌లు, బౌద్ధులు, సిక్కులు, పార్శీలు, జైనులకు 2 సీట్లు, నాన్ మైనార్టీలైన బీసీలకు 10, ఎస్సీలకు 5, ఎస్టీలకు 3, ఓసీలకు 2 సీట్ల చొప్పున కేటాయించడం జరుగుతుందని తెలిపారు. 31లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

కురవి : విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులకు వాటిపై అవగాహన పెంచాలని సీరోలు ఎస్సై ఎల్.నరేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని మోద్గులగూడెం జెడ్పీ హైస్కూల్‌లో సైబర్‌నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లో మాయమాటలతో బహుమతులు వస్తాయని చెప్పి ఓటీపీ చెప్పాలని సూచిస్తే స్పందించవద్దని తెలిపారు.

సీఏ పట్టా అందుకున్న రాజ్‌కుమార్

గూడూరు: మండలంలోని అప్పరాజ్‌పల్లి గ్రామానికి చెందిన వేముల వెంకన్న కుమారుడు రాజ్‌కుమార్ జాతీయ స్థాయి చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. మంగళవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో నిర్వహించిన సీఏ కాన్వకేషన్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మెగ్వాల్ చేతుల మీదుగా పట్టా అందుకున్నాడు.అనంతరం పట్టాను తల్లిదండ్రులకు చూపుతూ సంతోషం పంచుకున్నాడు.

ఉపసర్పంచ్‌పై నెగ్గిన అవిశ్వాసం

బయ్యారం: మండలంలోని బాల్యాతండా ఉప సర్పంచ్ జ్యోతిపై మెజార్టీ సభ్యులు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మంగళవారం ఆర్డీఓ కొమరయ్య జీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఉపసర్పంచ్‌కు వ్యతిరేకంగా ఐదుగురు సభ్యులు చేతులు లేపడంతో సర్పంచ్‌తో సహా ముగ్గురు సభ్యులు అనుకూలంగా చేతులు లేపారు. మెజార్టీ సభ్యులు అవిశ్వాసంకు అనుకూలంగా ఉండటంతో ఉప సర్పంచ్ తన పదవిని కోల్పోయారు. సమావేశంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ చలపతిరావు, ఎంపీఓ వెంకటరమణ పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేత

గూడూరు: స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన గొడిశాల అంకిత తైక్వాండో జాతీయస్థాయి క్రీడాకారిణికి మంగళవారం సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ రూ. 5 వేలు ఆర్థికసాయం అందించారు. గత బుధవారం 'సాక్షి'లో జాతీయ స్థాయి క్రీడాకారిణి యూపీలో జరిగే పోటీలలో పాల్గొనేందుకు వెళ్లేందుకు తన వద్ద డబ్బులు లేకపోవడంతో దాతల చేయూతకు ఎదురు చూపులు అనే కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. స్పందించి తనతో పాటు దాతలు చేయూతనివ్వాలని కోరారు.

అవగాహన సదస్సు

దంతాలపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలక్ష్మి 2023–24 సంవత్సరానికి గాను జీపీల అభివృద్ధికి 29 శాఖల అధికారులతో అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె వివిధ శాఖల అధికారులకు జీపీల అభివృద్ధికి తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ అప్సర్‌పాషా, అధికారులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా ప్రతినిధిగా విజయ్‌కుమార్



గూడూరు : మండలంలోని రాములుతండాకు చెందిన నూనావత్ విజయ్‌కుమార్‌ను టీపీసీసీ సోషల్ మీడియా మండల ప్రతినిధిగా నియమిస్తున్నట్లు రాష్ట్ర కో ఆర్డినేటర్ నవీన్‌పెట్టెమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సోషల్ మీడియా ప్రతినిధిగా నియమించిన రాష్ట్ర కార్యవర్గానికి, సహకరించిన జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వందశాతం పన్నులు వసూలు చేయాలి

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్
- మండల సభకు హాజరుకాని అధికారులపై ఆగ్రహం
- సతులకు బదులు పతులు హాజరు



మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి : గ్రామ పంచాయతీల్లో పంచాయతీ అధికారులు వందశాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని, అలా చేయనిపక్షంలో కార్యదర్శుల వేతనాలను నిలిపివేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుగులోత్ పద్మావతి అధ్యక్షతన మండల సభ నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి మంజుఖాన్ తొలుత సభలో మాట్లాడారు. హార్టికల్చర్ అధికారి మాట్లాడుతూ మండలంలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించండం జరుగుతుందని అనుకున్న లక్ష్యాన్ని నెరవేరుస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు రాయితీలు ఇస్తుందని తెలిపారు. చెరువులు, కుంటలను నీటితో నింపాలన్నారు. స్వయంగా తండాలు, గ్రామాలు తిరుగుతానని సమస్యలుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సభకు రాని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్ శాఖ అధికారులు పూర్తి సమాచారంతో రావాలన్నారు. సభలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

సభకు సర్పంచ్‌ల భర్తలు హాజరు..

సర్వసభ్య సమావేశానికి హాజరుకావాల్సిన సర్పంచ్‌లకు బదులు వారి భర్తలు హాజరై సంతకాలు చేయడం గమనార్హం. వారే రిజిష్టర్‌లో సంతకాలు చేస్తున్నప్పటికీ అధికారులు, ఎమ్మెల్యే ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం కొసమెరుపు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామునాయక్, ఆత్మ చైర్మన్ లాలయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు



రిజిష్టర్‌లో సంతకం చేస్తున్న కురవి సర్పంచ్ భర్త నర్సింహారావు

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



డోర్నకల్ : శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న

డోర్నకల్ : ప్రతి ఒక్కరూ కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న కోరారు. స్థానిక బిషప్ అజరయ్య డిగ్రీ కళాశాలలో ఆయన ప్రారంభించగా తహసీల్‌దారు బంజరలో సర్పంచ్ అంకతి సీతా రామయ్య శిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ కనకదుర్గ, కౌన్సిలర్లు బోడ అమల, బసిక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం : మండల కేంద్రంలో కంటివెలుగు కార్యక్రమాన్ని మంగళవారం జెడ్పీటీసీ శ్రీనాథరెడ్డి, సర్పంచ్ బట్టు శ్రీనివాస్ ప్రారంభించారు. వైద్యులు పలువురికి కంటిపరీక్షలు నిర్వహించి, అద్దాలను పంపిణీ చేశారు. కార్యదర్శి అశోక్, బీఆర్‌ఎస్ నాయకులు ముత్యాల శివకుమార్, ఆగె వెంకన్న, నజీర్, బిర్రు వెంకన్న, రేణికుంట్ల సుధాకర్ పాల్గొన్నారు.

బొడ్రాయి ఏర్పాట్లకు విరాళాలు అందజేత



కేసముద్రం : విరాళం ప్రకటిస్తున్న మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్ : పట్టణంలో ఫిబ్రవరి 5న బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన జరగనున్న సందర్భంగా యాదవ సంఘం రూ.50 వేల విరాళం మంగళవారం ప్రకటించారు. బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డికి అందజేసి రశీదు పొందారు. ఈ సందర్భంగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ మొదటగా పట్టణ యాదవ సంఘం వారు స్వచ్ఛందంగా సహకారం అందించినందుకు అభినందించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మాలె నాగేశ్వర్‌రావు, చిట్యాల జనార్దన్, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, యాదవ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

కేసముద్రం : మండలంలోని కోరుకొండపల్లిలో ఫిబ్రవరి 8 నుంచి 12 వరకు నిర్వహించనున్న బొడ్రాయి, ముత్యాలమ్మ, పెద్దమ్మతల్లి ప్రతిష్ఠాపనకు, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ మంగళవారం రూ.70,116ల విరాళాన్ని ప్రకటించారు. అనంతరం మెగ్యాతండాలో ఇటీవల మృతి చెందిన భుక్యా రమేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సట్ల శ్రీను, బాలాజీరెడ్డి, భూలోకరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకన్న, ఉప్పలయ్య ఉన్నారు.

తలనీలాలకు రూ.46 లక్షలు

కురవి: స్థానిక భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ఫిబ్రవరి 1 నుంచి 2024 జనవరి 31 వరకు సంవత్సర కాలానికి భక్తులు సమర్పించుకునే తలనీలాలను పోగు చేసుకునే హక్కు లైసెన్స్‌ను రూ.46లక్షల 8వేలకు దక్కించుకున్నట్లు ఆలయ ఈఓ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆలయంలో వేలంపాట నిర్వహించగా సీల్డ్ టెండర్ ద్వారా మదర్ హ్యూమన్ హెయిర్ ఎంటర్ ప్రైజెస్ హైదరాబాద్ వారికి తలనీలాలను పోగుచేసుకునే హక్కును పొందారు. గత ఏడాది రూ.30లక్షల 60వేలు రాగా ఈ ఏడాది రూ.15లక్షల 48వేలు అధికంగా వచ్చినట్లు ఇఓ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ కవిత, ఆలయ చైర్మన్ పాల్గొన్నారు.

జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

కేసముద్రం: మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎస్సై రమేష్‌బాబు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు కన్నెబోయిన రామక్రిష్ణ, కార్యదర్శి తండా మహేష్, ఎలగలబోయిన అనిల్, మధుకర్, నరేష్, సారయ్య, కొమురయ్య, వెంకటేష్, చంద్రయ్య, కొమురయ్య, ఐలయ్య, పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘనస్వాగతం

దంతాలపల్లి: ఖమ్మజిల్లా రఘునాథపాలెం మండలంలో ఈ నెల 22వన ప్రారంభమై మంగళవారం దంతాలపల్లికి చేరుకున్న శ్రీ షిరిడి సాయి 39 మంది భక్తుల పాదయాత్రకు మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి స్వాగతం పలికారు. ఏపీ రాష్ట్రం పశ్చిమగోదావరి, గూడూరు, ద్రాక్షారం, జంగారెడ్డిగూడెం, కడప ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేయగా తెలంగాణకు చేరింది.

సంక్షిప్త సమాచారం

రోడ్డు సౌకర్యం కల్పించాలి



నర్సింహులపేట : మండలంలోని జయపురం శివారు బాసు తండా పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో మంగళవారం విద్యార్థులు ప్రధాన రహదారిపై ఆందోళన చేశారు. పాఠశాలకు రోడ్డు సౌకర్యం లేదని, భూమి మాదే అంటూ తండాకు చెందిన శ్రీను పాఠశాలకు వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా ముళ్లకంప వేయడంతో విద్యార్థులు రోడ్డుపైన కూర్చొని నిరసన తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ తెలిపారు.

అర్హులకు 'డబుల్' ఇళ్లు

మహబూబాబాద్: అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేస్తామని ఆర్డీఓ కొమురయ్య తెలిరు. స్థానిక కట్టిమండె పాఠశాలలో మంగళవారం డబుల్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి జాబితా నుంచి డ్రా పద్ధతిలో లబ్ధి దారులను ఎంపిక చేశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేయడం జరిగిందన్నారు.

అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

డోర్నకల్ : గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జీపీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలకు నిర్వహించిన కార్యక్రమంలో పలు అంశాలపై శిక్షణనిచ్చారు.

మండ శ్రీనుకు ఘననివాళి

బయ్యారం : సమసమాజ స్థాపన కోసం పోరాడి అమరులైన మండ శ్రీనుకు ప్రజాపోరాటాల ద్వారానే నివాళి అర్పించవచ్చని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. శ్రీను వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలోని జగ్గుతండాలో ఆయన స్మారకస్థూపం వద్ద నివాళులు అర్పించారు.

నిలిచిన భగీరథ నీటి సరఫరా

చిన్నగూడూరు : మండలంలోని మంగోరిగూడెంకు వారం రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో మంగళవారం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కోల బాబు, కృష్ణ, చందు, నర్సయ్య మాట్లాడుతూ వారం రోజులుగా తాగునీరు అందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించి గ్రామానికి నీరు అందించాలని కోరుతున్నామన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కేసముద్రం: ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని బీఆర్‌ఎస్ మండల నాయకుడు రమేష్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని ఇంటికన్నెలోని పీఎస్, జెడ్పీఎస్‌ఎస్‌లో నిర్వహించిన ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు.

డోర్నకల్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం విద్యార్థులకు షాట్‌పుట్, మ్యూజికల్ చైర్‌తో పాటు పలు రకాల క్రీడలను నిర్వహించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

మహబూబాబాద్ రూరల్ : గ్రామాలు, తండ జీపీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు షేక్ మహబూబ్ పాషా అన్నారు. మండలంలోని చోక్లాతండా జీపీ పరిధిలో జెడ్పీ నిధుల నుంచి మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులను కల్పిస్తూ ప్రభుత్వం ప్రజలకు సహకరిస్తుందని తెలిపారు.

మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడ: బినామీ సర్టిఫికెట్లతో నడుస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘాల కన్వీనర్ నర్సింగరావు అన్నారు. మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షాపుల్లో జనరిక్ మందులను ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మహబూబాబాద్ అర్బన్: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలల్లో మంగళవారం జిల్లాస్థాయిలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 2 నియోజకవర్గ స్థాయిలో మొత్తం 500 మంది జిల్లా స్థాయిలో 18 మంది పాల్గొన్నారు. గెలుపొందిన వారికి జిల్లా విద్యాశాఖ ఏసీజీఈ శ్రీరాములు బహుమతులను అందజేశారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

పెద్దవంగర: గామీణ క్రీడాకారులను నాయకులు, గ్రామ పెద్దలు ప్రోత్సహించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని సీఐ సత్యనారాయణ, ఎస్సై ఎస్‌కే రియాజ్ పాషా అన్నారు. మండలంలోని చిట్యాలలో దాతలు దేశెట్టి వెంకటేష్, వెంకటనారాయణ, మనవి సాయి ఈదురు గోపాల్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.


నష్టపరిహారం చెల్లించాలి

నెహ్రూసెంటర్ : స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఐఎంఏ బిల్డింగ్ నుంచి మంగళికాలనీ వరకు రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అన్నారు. సీపీఎం పత్తిపాక శాఖ ఆధ్వర్యంలో రోడ్డు వెడల్పులో కోల్పోయిన ఇండ్లను మంగళవారం పరిశీలించారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

దంతాలపల్లి/నెల్లికుదురు: మండల ప్రాథమిక పాఠశాలల్లో భాషా పండితులు నల్లబ్యాడ్జీలతో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన పదోన్నతుల్లో బాషా పండితులకు చోటు కల్పించకపోవటం చాలా బాధాకరమని భాషా పండితులు అన్నారు.

ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు



నెల్లికుదురు : వేడుకల్లో పాల్గొన్న అభిమానులు

మహబూబాబాద్ అర్బన్/నెల్లికుదురు/కేసముద్రం: మానుకోట జిల్లా కేంద్రంలోని ఆశ ఆనాథ ఆశ్రమంలో రాజ్య సభ్యులు ఎంపీ, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు రవిచంద్ర జన్మాదినాన్ని మంగళవారం బీఆర్‌ఎస్ యువనాయకులు దాసరి రాహుల్ నాయుడు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆనాథల పిల్లలకు నిత్యావసర సరుకులు, క్వింట బియ్యం, కోడిగుడ్లు, అరటీపండ్లను అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు ఉమేష్, కాట సుధాకర్, రిజ్వాన్, పాషా తదితరులు పాల్గొన్నారు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో మంగళవారం యువత ఆధ్వర్యంలో రవిచంద్ర పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుండ్ల శరత్ చంద్ర, సునీల్, బైరు వినయ్‌గౌడ్, అనిల్, ఓడపల్లి సందీప్, రమేష్, రాజేష్, ప్రవీణ్, పాల్గొన్నారు. ఇనుగుర్తిలో వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను మంగళవారం వద్దిరాజు వెంకన్న ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అభిమాని గుజ్జునూరి బాబురావు పలువురు నిరుపేదలకు పండ్లను పంపిణీ చేశారు.

'పొంగులేటిపై ఆరోపణలు తగదు'

గార్ల: ఇల్లందు మార్కెట్ యార్డులో జరిగిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం సభలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై నిరాధార ఆరోపణలు చేయడం తగదని రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ మండల నాయకుడు గుండా వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నుంచి గెలిచిన మీరు అందరి సమక్షంలో నేను పార్టీ మారితే చనిపోయిన మనిషితో సమానమని చెప్పి, నియోజకవర్గ ప్రజలను మోసం చేసి బీఆర్‌ఎస్‌లో చేరిన మీరు శ్రీనివాసరెడ్డిని విమర్శించే అర్హత నీకు లేదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ఎక్కడికైనా వెళ్లవచ్చని పేర్కొన్నారు. పొంగులేటి ఇల్లందుకు ఎందుకు వస్తున్నారని ఎమ్మెల్యే అడగడం సరైంది కాదన్నారు. సమావేశంలో ఇల్లందు మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, బాదావత్ రవి, పి వీరస్వామి, బి వెంకటేష్, పాల్గొన్నారు.

ఘనంగా భక్తమార్కండేయ జయంతి



బయ్యారం: కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలీలు

బయ్యారం/దంతాలపల్లి/కేసముద్రం: పద్మాశాలీల ఆరాధ్యులు భక్తమార్కండేయ జయంతి వేడుకలను మంగళవారం బయ్యారం, దంతాలపల్లి, కేసముద్రం మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో వెంకటేశ్వర్లు, రాందాస్, రామక్రిష్ణ, నాగేశ్వరరావు, ప్రభాకర్, దంతాలపల్లిలో జరిగిన కార్యక్రమంలో మండల పోపా అధ్యక్షుడు నాగార్జున, శ్రీనివాస్, ఉమేష్, పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఊరుగొండ శ్రీరాములు, కోశాధికారి రుద్ర సురేందర్, గుల్లపల్లి రాజేష్, వెంకటేశ్వర్లు, రాపోలు శ్రీను, సమ్మయ్య, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

బాలల ఎదుగుదలకు కృషి చేయాలి



గూడూరు: బాలికను సన్మానిస్తున్న హెచ్‌ఎం

గూడూరు : నేటి సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, అదే విధంగా నేటి బాలల ఎదుగుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హెచ్‌ఎం సుమలత అన్నారు. మండలంలోని పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులను పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గోపీనాథ్, సంగెపు అరుణ, పద్మ పాల్గొన్నారు.

డోర్నకల్ : స్థానిక కస్తూర్బా పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల బాలికలు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాంను ప్రారంభించారు.

గార్ల : లింగవివక్షత రహిత సమాజం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు పాటుపడాలని హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ సూచించారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో చైల్డ్‌లైన్ వారు ఏర్పాటు చేసిన బాలికల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సదస్సులో హెచ్‌ఎం వి పుష్పకుమారి, చైల్డ్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్స్ శ్రీలత, కల్యాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని వీఎస్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన బూర్గుల వీరన్న (24) చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడని రూరల్ ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు. వీరన్న ద్విచక్రవాహనంపై ఈ నెల 16న గుండంరాజుపల్లి నుంచి వీఎస్ లక్ష్మీపురం వస్తుండగా మార్గమధ్యలో ఓ ట్రాక్టర్ ఎదురుగా వచ్చింది. అతివేగంగా ట్రాక్టర్ ఎదురురావడంతో దాన్ని తప్పించబోయి పక్కనే ఉన్న బండరాయిని ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం మానుకోట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వీరన్న మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

గార్ల : పురుగుల మందు సేవించి అపస్మారకస్థితిలోకి వెళ్లిన ఓ వివాహితను స్థానిక సీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ మంగళవారం తెలిపారు. మండలంలోని గ్యామాతండాకు చెందిన గుగులోత్ కవిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడటానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ విషయంపై స్థానిక ఎస్సై బానోత్ వెంకన్నను సాక్షి వివరణ కోరగా మాకు బాధితుల నుంచి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

5 ఇసుక ట్రాక్టర్ల సీజ్, కేసు నమోదు

నెల్లికుదురు : అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక రవాణా పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించినట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్సై మొగిళి తెలిపారు. ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి పరిధిలోని ఆకేరువాగులో టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న బ్రాహ్మణకొత్తపల్లికి చెందిన పెరుమాండ్ల మల్లేశం, ప్రకాష్, బింగి రవి, ధరావత్ సంతోష్, జెల్ల యాకయ్యలకు చెందిన 5 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ట్రాక్టర్లను జిల్లా ఎస్పీ ఆఫీసుకు తరలించినట్లు తెలిపారు. దాడుల్లో ఏఎస్సై యాకయ్య పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తల్లి, కుమారుడు అదృశ్యం

గార్ల : భర్త కాపురానికి తీసుకెళ్లకపోవడంతో మనోవేదనకు గురై భార్య మానసికస్థితి కోల్పోయి ఆమె తన కుమారుడిని వెంట తీసుకొని అదృశ్యం కావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బానోత్ వెంకన్న మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన మునగాల రాములు కూతురు అజితను 2017 సంవత్సరంలో నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం బాపుసాయినగర్‌కు చెందిన నకిరెకంటి శ్రీకాంత్‌తో వివాహం జరిగింది. రెండేళ్ల పాటు వీరి సంసారం జీవితంలో వీరికి ఒక కుమారుడు జన్మించాడు. 3 ఏళ్ల క్రింతం భార్యభర్తల మధ్య గొడవలు జరగడంతో, అజిత కుమారుడిని తీసుకొని పుట్టింటికి వచ్చి అక్కడే ఉంటుంది. పలుమార్లు పెద్దమనుషుల్లో పంచాయితీ చేసినా భర్త శ్రీకాంత్ అజితను కాపురానికి తీసుకెళ్లకపోవడంతో ఆమె మానసిక క్షోభకు గురైంది. భర్త ఇటీవల భార్యకు కోర్టు నుంచి విడాకుల నోటీస్ పంపించాడు. దీంతో ఆమె మానసిక స్థితి మరింత క్షీణించింది. ఆమె తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లగానే కుమారుడిని తీసుకొని అజిత సోమవారం ఇంటి నుంచి వెళ్లిపోయింది. సాయంత్రం తల్లిదండ్రులు కూతురు, మనుమడు కనిపించకపోవడంతో గ్రామంలో, బంధువుల ఇళ్లకు ఫోన్ చేసి వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. అజిత తండ్రి రాములు ఫిర్యాదు మేరకు అదృశ్యం కే సు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలి

మరిపెడ : క్రమం తప్పకుండా వ్యాధినిరోధక టీకాలు తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ శిరీషా అన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పౌష్టికాహారం, జాగ్రత్తలు, ప్రసవప్రణాళికతో పాటు ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు, సూపర్‌వైజర్ హిమబిందు, అంగన్‌వాడి వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా సైడ్ కాలువ నిర్మాణం



వివాదాస్పదమవుతున్న సైడ్ కాలువ ఇదే

డోర్నకల్ : మున్సిపాలిటి పరిధిలోని మూడవ మెయిన్‌రోడ్డులో చేపట్టిన సైడ్ కాలువ నిర్మాణం వివాదాస్పదంగా మారింది. మూడవ, నాలుగవ మెయిన్ రోడ్డు మధ్యలో కొత్త వెంకటేశ్వర్లు ఇంటి నిర్మాణం చేపట్టి ఇంటికి, రోడ్డుకు మధ్య సైడ్ కాలువ నిర్మాణ పనులు చేపట్టాడు. దీనిపై సమీప ప్రాంతానికి చెందిన సతీష్‌కుమార్ అభ్యంతరం తెలుపుతూ పనులను అడ్డుకున్నాడు. సెట్ బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టాడని, మున్సిపాలిటికి చెందిన సైడ్ కాలువను ఎలాంటి అనుమతులు లేకుండా తొలగించి తనే సొంతంగా నిర్మాణం చేపట్టాడంటూ మున్సిపల్ కమిషనర్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. గ్రీవెన్స్‌లోనూ పలుమార్లు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు స్పందించి అక్రమ కట్టడాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

డ్రైవర్లకు సన్మానం

మహబూబాబాద్ రూరల్ : డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లుగా పని చేస్తున్న నాగరాజు, అబ్బును మంగళవారం టౌన్ సీఐ వై.సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సైలు రవి, క్రాంతికిరణ్, దీపికా, గోపి పాల్గొన్నారు.